ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 6
సంపుటి : 3
సంచిక : 251

సోమవారం 17 మార్చి 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## ఆర్సీబీ తలరాత మారేనా?


05

## పాక్‌తో శాంతికోసం యత్నిస్తే.. నమ్మక ద్రోహమే ఎదురైంది

ప్రధాని మోడీ

పాకిస్థాన్‌తో శాంతి కోసం ప్రయత్నాలు చేసినప్పుడల్లా శత్రుత్వం, నమ్మక ద్రోహమే ఎదురయ్యాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకోవడం ఇస్లామాబాద్ నాయకత్వంపైనే ఆధారపడి ఉంటుందన్నారు. అమెరికాకు చెంది లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్‌తో పాడ్‌కాస్ట్‌లో అనేక అంశాలపై మాట్లాడిన ప్రధాని.. పాక్, చైనాలతో భారత్ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.


02

## నేడు శాసనసభలో రెండు చరిత్రాత్మక బిల్లులు

ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లు..

సామాజిక న్యాయాన్ని కాంక్షిస్తూ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

ఎస్సీ వర్గీకరణ బిల్లును, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి రెండు బిల్లులను ప్రభుత్వం సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టనుం. ఎస్సీ వర్గీకరణ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ బిల్లులను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టనున్నారు.

02


## అప్పులు.. అవినీతిలో కేసీఆర్‌తో రేవంత్ పోటీ

డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, డీఎంకేలది దివాలా కోరుతనం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు

హైదరాబాద్ రోమింగ్ న్యూస్: అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1.52 లక్షల కోట్లు అప్పు చేసిందని.. అప్పులు, అవినీతితో పాటు అన్ని విషయాల్లో కేసీఆర్‌తో రేవంత్‌రెడ్డి పోటీ పడుతున్నారని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోం. తాజాగా ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు చేయొద్దని ఉత్తర్వులు జారీ చేసిం. గతంలో భారాస ఇదే తీరుగా

మిగతా 2 లో



# ఆదాయం తగ్గినా సంక్షేమ పథకాలు

## ప్రజలకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియాలి

అసెంబ్లీలో వివరిస్తా.. కేసీఆర్ చిట్టా విప్పుతా

ఆయన కుటుంబం రూ.లక్ష కోట్లు దోచుకుంది

స్టేషన్ ఘన్‌పూర్ 'ప్రజాపాలన-ప్రగతిబాట' సభలో సీఎం రేవంత్‌రెడ్డి

రూ.630 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికిగాను ఆర్టీసీకి ఇప్పటివరకు రూ.5,005 కోట్లు చెల్లించామని, 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. రూ.500కే సిలిండర్‌తో పాటు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు అంస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పారు. నిరుద్యోగ సమస్యను తరిమికొట్టామన్నారు.

02




02

## రుణమాఫీ పూర్తిచేశామని గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారు

బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

## నేటి నుంచి రాజీవ్ యువ వికాసం

- దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించనున్న సీఎం రేవంత్
- ఏప్రిల్ 5 వరకు గడువు
- పథకంపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష


04



## నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## మీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

భాషను కలుషితం చేసిందే మీరు

రెండోసారి అధికారం మీ కలే

సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు మండిపాటు

**హైదరాబాద్ రోమింగ్ న్యూస్:** మీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉం.. మీ పాలనకు పతనం ప్రారంభమైం.. రెండోసారి అధికారంలోకి వస్తాం.. మళ్లీ నేనే సీఎం అని చెబుతున్నారు.. అది మీ కలే.. అని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తారు. "మీరు భాష గురించి మాట్లాడారు. అసెంబ్లీలో బూతులపై నీతులు చెప్పే ప్రయత్నం

మిగతా 2 లో




## మార్ఫింగ్ ఫొటోలతో బెదిరించి.. టెన్త్ విద్యార్థినిపై లైంగిక దాడి

ముగ్గురు బాలుర అరెస్టు


02


04

## ప్రభుత్వ భూములు విక్రయిస్తే ఉద్యమిస్తాం

వాటిలో బీసీ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి: ఆర్.కృష్ణయ్య

## బెట్టింగ్ యాప్‌ల జోలికి పోవద్దు

ప్రమోట్ చేసే ఇన్‌ఫ్లూయెన్సర్లను అన్‌ఫాలో చేయండి

యూట్యూబర్ హర్షసాయిపై మండిపడ్డ సజ్జనార్


02

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
17 మార్చి
2025





# ఆదాయం తగ్గినా సంక్షేమ పథకాలు అమలు




**వరంగల్ :రోమింగ్ న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికిగాను ఆర్టీసీకి ఇప్పటివరకు రూ.5,005 కోట్లు చెల్లించామని, 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. రూ.500కే సిలిండర్‌తో పాటు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పారు. నిరుద్యోగ సమస్యను తరిమికొట్టామన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన 'ప్రజాపాలన- ప్రగతిబాట' సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలో రూ.630.27 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. "రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. రూ.8.29 లక్షల కోట్ల అప్పును మా నెత్తిమీద పెట్టిపోయారు. ఇందులో రూ.లక్ష కోట్లను ఆయన కుటుంబం దోచుకుం. గతేడా రూ.2.91 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెడితే అంచనాలకు తగ్గ ఆదాయం రాలేదు. అయినా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ప్రజలకు వాస్తవాలు తెలియాలి. ఎమ్మెల్యేగా 15 నెలలుగా జీతభత్యాలు తీసుకుంటున్న వ్యక్తి బాధ్యత తీసుకోవడం లేదు. ఇది ఇంటర్‌వెల్ మాత్రమే. అసెంబ్లీలో ఈ నెల 19, 20 తేదీల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సమగ్ర వివరాలు వెల్లడిస్తాను. కేసీఆర్ చిట్టా విప్పుతాను. పదేళ్లలో కేసీఆర్ సర్కారు చేతికి రూ.10.80 లక్షల కోట్లు వచ్చాయి. వాటితో ఏం చేశారు? రూ.లక్ష కోట్ల వ్యయంతో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు.. కూల్చారు. అది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం. కాంగ్రెస్ హయాంలో కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరామసాగర్, దేవాదుల, ఇంరా, రాజీవ్ సాగర్‌లు తెలంగాణను సస్యశ్యామలం చేస్తున్నాయి. మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలిస్తోం. సోలార్ ప్లాంట్లు, బస్సుల నిర్వహణను అప్పగిస్తోంది. పాత్రికేయులకు భారాస ప్రభుత్వం పదేళ్లలో ఇవ్వలేని ప్లాట్లు ఇచ్చాం. గ్రూప్-1, 2, 3 పరీక్షలను సజావుగా నిర్వహించి ఉద్యోగాలిస్తున్నాం. రాష్ట్రానికే స్టేషన్‌ఘన్‌పూర్ ఆదర్శంగా నిలవాలికడియం శ్రీహరితో 25 ఏళ్ల అనుబంధం ఉంది. నేను కోరడంతోనే ఆయన కాంగ్రెస్‌లో చేరారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వంపై ఆయన ఒత్తిడి తెచ్చి రూ.800 కోట్లు మంజూరు చేయించుకున్నారు. అభివృద్ధిలో నియోజకవర్గం ఉమ్మడి వరంగల్ జిల్లాకే కాకుండా రాష్ట్రానికే ఆదర్శంగా ఉండా. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మామునూరు ఎయిర్‌పోర్టును తీసుకొస్తానని మాటిచ్చాను. చెప్పినట్టుగానే సాధించాను. మా ప్రభుత్వం వచ్చిన తర్వాతే వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ, ఓఆర్ఆర్, భూగర్భ డ్రైనేజీ, కాళోజీ కళాక్షేత్రం రూపుదాల్చాయి. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరమైన వరంగల్‌ను రూ.6,500 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం. త్యాగాలు చేసినవారు రాష్ట్ర, జాతిపితలు అవుతారు తప్ప నిత్యం అబద్ధాలు చెప్పేవారు, దోచుకునేవారు కాదు. రాష్ట్రానికి అసలైన జాతిపితలు కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్‌లు. ఐదేళ్లు రాష్ట్రాన్ని పాంచాలని నాకు అధికారం అప్పగిస్తే 10 నెలలకే కొందరు దిగిపొమ్మంటున్నారు. ఈ కుర్చీలో కూర్చుని దోచుకోవాలని వారనుకుంటున్నారు" అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మహిళా సమాఖ్యలకు బస్సులు అంతకుముందు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కసి హెకాప్టర్‌లో స్టేషన్ ఘన్‌పూర్ చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం సభా ప్రాంగణంలో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను సీఎం సందర్శించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు రూ.2.10 కోట్లతో మంజూరు చేసిన ఏడు బస్సులను ప్రారంభించి.. మహిళా సమాఖ్యలకు అందజేశారు. ఎంపీలు కడియం కావ్య, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్వినిరెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మురళీనాయక్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఆయిల్‌సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, జనగామ, హనుమకొండ కలెక్టర్లు షేక్ రిజ్వాన్ బాషా, ప్రావిణ్య, వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పాక్‌తో శాంతికోసం యత్నిస్తే.. నమ్మక ద్రోహమే ఎదురైంది : ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో శాంతి కోసం ప్రయత్నాలు చేసినప్పుడల్లా శతృత్వం, నమ్మక ద్రోహమే ఎదురయ్యాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకోవడం ఇస్లామాబాద్ నాయకత్వంపైనే ఆధారపడి ఉంటుందన్నారు. అమెరికాకు చెంన లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్‌తో పాడ్‌కాస్ట్‌లో అనేక అంశాలపై మాట్లాడిన ప్రధాని.. పాక్, చైనాలతో భారత్ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "భారత్, పాక్‌లు కొత్త అధ్యయనాన్ని ప్రారంభించాలనే ఉద్దేశంతో 2014లో నా ప్రమాణస్వీకార కార్యక్రమానికి నాటి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించా. శాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నం చేసిన ప్రతిసారి శత్రుత్వం, మోసమే ఎదురైం. ఇప్పటికీ నిర్ణయం వారి చేతుల్లోనే ఉం. శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ ప్రజలు శాంతి కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని, కలహాలు, అశాంతితో వారు అలసిపోయారన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ఎంతోమం అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని, ఎంతోమంది జీవితాలు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దౌత్యపర సంకేతాలు ఇచ్చామని ప్రధాని మోదీ చెప్పారు. విదేశాంగ విధానంపై గతంలో తన విధానాన్ని ప్రశ్నించినవారు.. సార్క్ దేశాధినేతలను ఆహ్వానించడాన్ని చూసి ఆశ్చర్యపోయారని గుర్తుచేశారు. భారత విదేశాంగ విధానం ఎంత పటిష్ఠంగా ఉందో చెప్పడానికి ఇదో నిదర్శనమన్నారు. శాంతి, సామరస్యానికి భారత్ నిబద్ధతతో ఉందని ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపిందని, అయినప్పటికీ ఆశించిన ఫలితాలు పొందలేకపోయామని అన్నారు.చైనాతో పోటీతత్వమే..విభేదాలు వివాదాలుగా మారకుండా చూసుకోవడంపైనే తమ దృష్టి ఉంటుందని, అసమ్మతికి బదులు చర్చలకే తాము ప్రాధాన్యం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చైనాతో సంబంధాలపై మాట్లాడుతూ.. భారత్, చైనాలు ఆరోగ్యకరమైన పోటీతత్వంతో ముందుకెళ్లాలని కోరకుంటున్నామని అన్నారు. పోటీతత్వం చెడు కాదని, అది ఎన్నడూ సంఘర్షణకు దారి తీయకూడదన్నారు. ప్రపంచ శ్రేయస్సు కోసం ఇరు దేశాల సహకారం ఎంతో అవసరమని ఉద్ఘాటించారు.

## అప్పులు.. అవినీతిలో కేసీఆర్‌తో రేవంత్ పోటీ

మొదటి పేజీ తరువాయి



వ్యవహరించిం. కేసీఆర్‌కు మీకు తేడా ఏంటో చెప్పాలి. ఇసుక వ్యాపారం, క్కర్ దోపిడీ, బెల్టుషాపులు, అక్రమ భూముల వ్యాపారంలో మార్పు వచ్చిందా? చెప్పా. రేవంత్‌రెడ్డి ఎప్పుడు గిపోతారా అని ప్రజలు చూస్తుంటే మరోమారు తాను ముఖ్యమంత్రిని అవుతానని చెబుతున్నారు. ఎవరు వస్తారో ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారు' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఏర్పాటుచేస్తున్న అఖిలపక్ష సమావేశంపై కిషన్‌రెడ్డి మరోమారు స్పంంచారు. 'అఖిలపక్షం పెట్టుకోండి. మాకు ఏ అభ్యంతరం లేదు. కానీ మంచి సలహాలు ఇవ్వండి. తప్పుడు ప్రచారం చేయకండి. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాష విధానం, జాతీయ విద్యా విధానం అంశాలపై డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్న వైఖరి వాలాకోరుతనంతో కూడిం. దక్షిణ భారతదేశానికి మోదీ ప్రభుత్వం అన్యాయం చేస్తోందంటూ, భాజపా దక్షిణాది రాష్ట్రాల్లో బలహీనంగా ఉన్నందున డీలిమిటేషన్‌లో సీట్లు తగ్గిస్తారంటూ రెండు నెలలుగా స్టాలిన్ వితండవాదం చేస్తున్నారు. దక్షిణాదిలో భాజపా బలంగా ఉం. పుదుచ్చేరిలో మాదే ప్రభుత్వం, తెలంగాణలో రెండో స్థానంలో ఉన్నాం. కర్ణాటకలో త్వరలో నంబర్‌వన్ అవుతాం. వచ్చే ఏడా తమిళనాడులో ఎన్నికలు జరగనున్నాయి. డీఎంకే నియంతృత్వ ధోరణిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉం. ఓటమి నుంచి తప్పించుకోవడానికే డీఎంకే రాజకీయ నాటకాలు ఆడేందుకు సిద్ధమైం. తమిళనాడు లిక్కర్ కుంభకోణంలో అనేక మంది డీఎంకే నాయకుల ప్రమేయం ఉంది' అని కిషన్‌రెడ్డి విమర్శించారు

## రుణమాఫీ పూర్తిచేశామని గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారు

**బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**



**హైదరాబాద్ రోమింగ్ న్యూస్:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీల ఎగవేతలు, సమాధానాల దాటవేతల సర్కారుగా మారిందని, రుణమాఫీ పూర్తిచేశామని గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అసెంబ్లీలోని భాజపా శాసనసభా పక్ష కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో తాను గవర్నర్ ప్రసంగంపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా దాటవేశారని, కేవలం ఎదురుదాడి చేయడమే కనిపించిందన్నారు. శాసనసభలో 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తానని రేవంత్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. నిర్మల్ నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లినా సరే.. రుణమాఫీ పూర్తయిందని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమేనన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళన, హైడ్రా అంశాలను ఎందుకు ఎత్తుకున్నారని ప్రశ్నించారు.

## మార్ఫింగ్ ఫొటోలతో బెదిరించి.. టెన్త్ విద్యార్థినిపై లైంగిక దాడి

**ముగ్గురు బాలుర అరెస్టు**

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** తనతో పాటు చదువుతోన్న బాలిక ఫొటోలను సేకరించిన తోటి విద్యార్థి పథకం ప్రకారం ఆ ఫొటోలను అశ్లీల చిత్రాలుగా మార్ఫింగ్ చేశాడు. అనంతరం వాటిని ఆ బాలికకు చూపించి తాను చెప్పినట్లు వినకపోతే సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరించి ఆమెను లోబర్చుకొని లైంగిక దాడికి పాల్పడ్డాడు. వారు ఏకాంతంగా ఉన్న సమయంలో వీడియో తీసిన మరో ఇద్దరు విద్యార్థులు బాలికకు ఆ వీడియో చూపించి లైంగికంగా వేధించసాగారు. బాలిక తల్లి దండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చిం. హైదరాబాద్ గచ్చిబౌలోని ఓ పాఠశాలలో 10వ తరగతి చదువుతోన్న బాలుడు అదే తరగతిలోని ఓ బాకతో స్నేహంగా ఉండేవాడు. ఈ క్రమంలో బాలిక ఫొటోలను సేకరించిన అతడు వాటిని మార్ఫింగ్ చేసి అశ్లీల చిత్రాలుగా మార్చాడు. వాటిని బాలికకు చూపించి తాను చెప్పినట్లు వినాలని లేదంటే ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తానని బెరించి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. వారు ఏకాంతంగా ఉన్న సమ యంలో మరో విద్యార్థి వీడియో తీసి దాన్ని తన స్నేహితుడికి పంపా డు. అనంతరం ఆ వీడియోను బాలికకు చూపించి వారిరువురూ బాలికను వేధించసాగారు. బాలిక మనోవేదనను గమనించిన తోటి విద్యార్థినులు.. ఆమె తల్లిదండ్రులకు సమాచారమివ్వడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకొని హోమ్‌కు తరలించారు.

## బెట్టింగ్ యాప్‌ల జోలికి పోవద్దు

**ప్రమోట్ చేసే ఇన్‌ఫ్లూయెన్సర్లను అన్‌ఫాలో చేయండి**

**అమాయకులు బలైపోతుంటే పశ్చాత్తాపం లేదు**

**యూట్యూబర్ హర్షసాయిపై మండిపడ్డ సజ్జనార్**

**హైదరాబాద్ రోమింగ్ న్యూస్:** 'చేస్తున్నదే తప్పు.. అదేదో సంఘసేవ చేస్తున్నట్టు ఎంతో గొప్పగా చెప్పుకుంటున్నాడు. తాను బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయకుంటే ఎవరో ఒకరు చేస్తారని ఈయన చేస్తున్నాడట.. బుద్ధుందా అసలు?'.. అంటూ తెలంగాణ ఆర్టీసీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్.. యూట్యూబర్ హర్షసాయిపై మండిప డ్డారు. 'ఎంతో మంది అమాయకుల ప్రాణాలు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బలైపో తుంటే కనీసం పశ్చాత్తాపం లేదు. వీళ్లకు డబ్బే ముఖ్యం. డబ్బే సర్వస్వం. ఎవరు ఎక్కడ పోయినా, సమాజం, బంధాలు, బంధుత్వాలు చిన్నాభిన్నమైనా సంబంధం లేదు' అని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ యూట్యూబ్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన హర్షసాయి వీడియోను సజ్జనార్ ఎక్స్‌లో పోస్టు చేస్తూ పై విధంగా స్పంంచారు. 'ఈయనకు రూ.100 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు ఆఫర్ చేశారట. అంతగనం డబ్బు ఎక్కడి నుంచి వస్తుందో ఆలోచించండి. మీ ఫాలోయింగ్‌ని మార్కెట్‌లో పెట్టి కోట్లకు కోట్లు సంపాదిస్తున్న ఇలాంటి వాళ్లనా.. మీరు ఫాలో అవుతోం.. ఒక్కసారి ఆలోచించండి. వెంటనే ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే ఇన్‌ఫ్లూయెన్సర్స్‌ను అన్‌ఫాలో చేయండి. వారి అకౌంట్లను రిపోర్ట్ కొట్టండి. ఆన్‌లైన్ బెట్టింగ్ భూతాన్ని అంతమొందించడంలో మీ వంతు బాధ్యతను నిర్వర్తించండి'.. అంటూ సజ్జనార్ సందేశాత్మక ట్వీట్‌ను పోస్టు చేశారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పలువురు బెట్టింగ్ యాప్‌లతో ప్రాణాలు తీసుకోగా, వారి కుటుంబాలు చిన్నాభిన్నమైన పరిస్థితులను గుర్తు చేస్తూ ఆయన నేటి యువతరం బెట్టింగ్ యాప్‌ల జోలికి పోవద్దని, ప్రాణాలకు మీదకు తెచ్చుకోవద్దని, కుటుంబాలను రోడ్డుమీద పడవేసుకునేలా చేసుకోవద్దని సూచించారు. కాగా సజ్జనార్ చేసిన ఈ పోస్టుకు పలువురు మద్దతు తెలిపారు.

## నేడు శాసనసభలో రెండు చరిత్రాత్మక బిల్లులు

**ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లు..**

**సామాజిక న్యాయాన్ని కాంక్షిస్తూ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం**



**హైదరాబాద్ రోమింగ్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ బిల్లును, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంంచి రెండు బిల్లులను ప్రభుత్వం సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టనుం. ఎస్సీ వర్గీకరణ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ బిల్లులను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టనున్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంంచి.. రిజర్వేషన్ల విషయంలో ఇప్పటికే స్పష్టత ఉండడంతో ఆ బిల్లుపై సోమవారమే చర్చించి, ఆమోంచే అవకాశం కూడా ఉన్నట్టు సమాచారం. ఎస్సీల వర్గీకరణ కోసం ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ రాష్ట్రంలోని 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించి ఆయా గ్రూపుల వారీగా 15 శాతం రిజర్వేషన్‌ను కేటాయించిం. గ్రూప్-1లో సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, అత్యంత వెనుకబడిన, పట్టించుకోని కులాలను చేర్చి, వారికి 1 శాతం.. గ్రూప్-2లో మధ్యస్థంగా లబ్ధిపొందిన షెడ్యూల్ కులాలను చేర్చి, వారికి 9 శాతం, గ్రూప్-3లో మెరుగైన ప్రయోజనం పొందిన కులాలను చేర్చి, వారికి 5 శాతం రిజర్వేషన్లను కేటాయించి, నివేకను ప్రభుత్వానికి అంంచిం. ఆ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించనుం. తద్వారా ఆయా వర్గాలన్నింటికీ మేలు జరుగుతుందని సర్కారు భావిస్తోం. అంతేకాదు.. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్రాలే నిర్ణయాలు తీసుకోవచ్చంటూ సుప్రీంకోర్టు తీర్పు తరువాత దానిని అమలుచేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలవనుం. వర్గీకరణ బిల్లును సభలో ప్రవేశపెట్టిన అనంతరం ఈ అంశాలతో పాటు మరికొన్నింటిపైనా చర్చించనున్నారు. అలాగే.. బీసీలకు స్థానిక సంస్థలతోపాటు, విద్య, ఉపాధి రంగాల్లో 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లులనూ ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టి చర్చ జరపనుం. వాటిని ఆమోదించి పార్లమెంటుకు పంపాలని.. కేంద్రం ఒప్పుకోకపోతే జాతీయ స్థాయిలో పోరాటం చేయాలని భావిస్తోం. స్థానిక సంస్థల్లో, విద్య ఉద్యోగాల్లో మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్న నేపథ్యంలో ఈ అంశంపై పకడ్బందీగా ముందుకెళ్లే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం ఉం. కాగా.. అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బీసీ బిల్లుల్లో రిజర్వేషన్లను కేటగిరీలవారీగా కాకుండా గంపగుత్తగా పెంచనున్నట్టు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీల్లోని ఏ కేటగిరీకి 7%, బి కేటగిరీకి 10%, సి కి 1%, డి 7%, ఈ కేటగిరీకి 4% చొప్పున రిజర్వేషన్లు అమల్లో ఉన్న విషయం తెలిసిందే. కాగా.. బీసీ బిల్లులపై చర్చించేందుకు కాంగ్రెసలోని బీసీ సామాజిక వర్గం ఎమ్మెల్యేలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం అసెంబ్లీలో, సభ ప్రారంభం కావడానికి ముందే ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సభలో ఈ బిల్లులను ప్రవేశపెట్టడం, సమగ్ర కుల సర్వే, రిజర్వేషన్ల పెంపునకు కేంద్రం నుంచి ఆమోదం తీసుకోవడం సహా పలు అంశాలపై ఈ భేటీలో చర్చించనున్నట్టు తెలిసింది. ఇక.. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని సర్కారు నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానికి సంబంధించిన సవరణ బిల్లును కూడా సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సభలో ప్రవేశపెట్టనున్నారు.

## మీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

మొదటి పేజీ తరువాయి

చేశారు. మీకు మాత్రమే భార్యాబిడ్డలుంటారా? ఎదుటివారికి ఉండరా? మీవరకూ వస్తే గానీ కుటుంబం గుర్తుకురాదా? గతంలో కేసీఆర్‌ను ఉద్దేశించి క్చాపడేయాలని మాట్లాడారు మీరు.. ప్రగతిభవన్‌ను పేల్చేయాలన్నారు.. కేటీఆర్ కుమారుడిపై వ్యాఖ్యానాలు చేశారు.. నాఎత్తు గురించి అడ్డగోలుగా వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో భాషను కలుషితం చేసిందే మీరు. నిన్న మీరు మాట్లాడింది చూస్తే.. మోదీని ప్రసన్నం చేసుకునేలా ఉం. కాంగ్రెస్ ముసుగులో ఉన్న భాజపా మనిషి మీరు. మోదీని రాహుల్‌గాంధీ విమర్శిస్తుంటుంటే.. మీరేమో పొగడ్తలతో ముంచెత్తుతున్నారు" అని విమర్శించారు. శనివారం అసెంబ్లీ, మండలిలో సీఎం రేవంత్ చేసిన ప్రసంగాల్లోని పలు అంశాలపై ఆదివారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు రెండు గంటలకు పైగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీలో మీరు అబద్ధాలను అలవోకగా ఎలా మాట్లాడొచ్చో చూపించారు. ఆ అబద్ధాలకు జీఎస్టీ వేస్తే ప్రభుత్వ ఖజానా మొత్తం పోతుం. అందాల పోటీలు కాదు.. హైదరాబాద్‌లో తిట్ల పోటీలు పెట్టా. ఉద్యోగాల విషయంలో మీరు అబద్ధమాడుతున్నారని నిరుద్యోగులకు అర్థమైంది. కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నియామక నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు పెట్టి, ఫలితాలు వెల్లడిస్తే.. మీరొచ్చి నియామక పత్రాలిచ్చారు. ఎన్నికలకు ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని చెప్పి.. ఇప్పుడు డబ్బు వసూలు చేస్తున్నారు. ఫార్మాసిటీ భూములను వెనక్కి ఇస్తామన్న కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడు ఫోర్త్‌సిటీ పేరిట వాటి విలువ పెంచుతూ స్థిరాస్తి వ్యాపారం చేయాలనుకుంటున్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి.. 15 నెలలు గడుస్తున్నా ఎందుకు చేయలేదు? ప్రాజెక్టులు కట్టకుండా అన్యాయం చేసిందే మీరు? మహబూబ్‌నగర్‌కు కేసీఆర్ అన్యాయం చేశారని మీరు ఆరోపిస్తున్నారు. ఆయన దార్శనికుడు కాబట్టే.. కృష్ణా జలాల్లో హక్కుగా రావాల్సిన నీటికోసం సెక్షన్-3ని రాబట్టారు. తద్వారా ఇప్పుడు నదిలో 70 శాతం నీటివాటా తెలంగాణకు రావడానికి మార్గం సుగమమైం. కాంగ్రెస్, తెదేపా పాలకులు తెలంగాణలో ప్రాజెక్టులు కట్టకపోవడం వల్లే.. కృష్ణాలో తగిన కేటాయింపులు లేవు. ఈ ద్రోహానికి కారణం మీరే కదా? పులిచింతల, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టులను వ్యతిరేకించి ఉమ్మడి రాష్ట్రంలో పదవులను విసిరేసి వచ్చిం మేము. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుపై 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేసింది అప్పటి తెరాస పార్టీ. పాలమూరు కరవు, వలసలకు కారణమే కాంగ్రెస్, తెదేపాలు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు రూ.4వేల కోట్లు ఖర్చుపెట్టి.. 10 లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత భారాస. కృష్ణా నీటిని ఏపీ తరలించుకుపోతుంటే.. కాంగ్రెస్ సర్కారు చేతులు కట్టుకొని చూస్తోం. కృష్ణానదిలో ఈ ఏడా 24 శాతం వాటా జలాలను వాడుకోవడం చేతకాని ప్రభుత్వం. గోదావరిలో నీళ్లు ప్రవహించినప్పుడు 33 రోజులు మోటార్లు ఆన్ చేయకపోవడం వల్లే ఇప్పుడు పంటలు ఎండిపోయాయి.ఏమి హామీలు అమలు చేశారు? ఆశా, అంగన్‌వాడీ వర్కర్లకు ఇచ్చిన హామీ ఏమైం? మహిళలకు రూ.2,500 ఎప్పుడిస్తారు? రూ.లక్ష కోట్ల వడ్డీలేని రుణం ఎక్కడ? కొత్త కళాశాలలు పెట్టకుండా.. ఇప్పటికే ఉన్న మహిళా కాలేజీలను మూసేస్తున్నారు. గురుకులాల్లో వసతుల్లేక విద్యార్థులు అల్లాడుతున్నారు. పోలీస్ కుటుంబాలకు ఆరోగ్యభద్రత లేకుండా చేశారు. ప్రభుత్వాపత్రుల్లో సూదీ దూదీ లేని దుస్థితి కల్పించారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ తెచ్చానని చెబుతున్నారు. 2023 జులైలోనే ప్రధాని శంకుస్థాపన చేశారన్న విషయాన్ని మరిచిపోతున్నారు. ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని మీరు అమ్మకానికి పెట్టారు. 2021లోనే కేసీఆర్ జీరో ట్యాక్స్ విధానాన్ని అమలుచేస్తే.. ఎలక్ట్రిక్ వెహికిల్స్‌కి జీరో ట్యాక్స్ తెచ్చానని మీరు గొప్పలు చెబుతున్నారు. మేము అడ్డుపడుతున్న మీరు చేస్తున్న అభివృద్ధికి కాదు.. మీ ప్రభుత్వం తీసుకుంటున్న కమీషన్లకు, అన్యాయాలకు. భారాస హయాంలో తీసుకున్న అప్పు రూ.4.17 లక్షల కోట్లే. కాంగ్రెస్ సర్కారు ఏడాదిలో చేసిన రుణం రూ.1.58 లక్షల కోట్లు. వీటిపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమా? బతుకమ్మ, కాకతీయ తోరణాన్ని తొలగించిన మీరు.. తెలంగాణ సంస్కృతిపై మాట్లాడడం విడ్డూరం. ప్రతిపక్ష నేత హోదా కోసం నేను, కేటీఆర్ పోటీపడుతున్నామని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు గతంలో మంత్రి.. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేశా. మేం క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలం. కేసీఆర్ మాట మాకు వేదం" అని సీఎం రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
17 మార్చి
2025





# నేటి నుంచి రాజీవ్ యువ వికాసం

- దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించనున్న సీఎం రేవంత్
- ఏప్రిల్ 5 వరకు గడువు
- పథకంపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష

**హైదరాబాద్ రోమింగ్ న్యూస్:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం సోమవారం (మార్చి 17) నుంచి దరఖాస్తులను స్వీకరించనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించనున్నారు. అనంతరం ఆయా సంక్షేమ శాఖలు అభ్యర్థుల నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించ నున్నాయి. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తాజాగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సంక్షేమ కార్పొరేషన్ల ఛైర్మన్లతో సమీక్ష నిర్వహించి పథకం విధివిధానాలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత యువతకు భారీగా స్వయం ఉపాధి అవకాశాలు



కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చామని ఈ సందర్భంగా భట్టి పేర్కొన్నారు. దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించేందుకు రూ.6 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోం ది. కొన్నేళ్ల తర్వాత స్వయం ఉపాధి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనుండటంతో యువత నుంచి భారీసంఖ్యలో అర్జీలు వచ్చే అవకాశముందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఎస్సీ ఆర్థిక సహకార సంస్థ దాదాపు రూ.1200 కోట్లు, గిరిజన ఆర్థిక సహకార సంస్థ రూ.360 కోట్లతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించాయి. మరోవైపు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల పరిధిలో ప్రత్యేక అభివృద్ధి నిధులు భారీగా ఉన్నందున ఎక్కువ సంఖ్యలో లబ్ధిదారులకు స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బీసీల్లో అత్యధిక మందికి లబ్ధి చేకూర్చేలా బీసీ కార్పొరేషన్ కార్యాచరణ ప్రణాళికను ఆమోదించింది. తొలి ఏడాది 1.5 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వం యోచిస్తు న్నట్లు సమాచారం. అందుకు ఇప్పటికే బడ్జెట్‌లో కేటాయించిన రూ.2 వేల కోట్లు అందుబాటులో ఉన్నాయి. రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం యూనిట్ల విలువ ఆధారంగా రుణాలను మూడు క్యాటగిరీలుగా విభజించింది. క్యాటగిరీ-1 కింద రూ.లక్ష వరకు రుణం అందిస్తుంది. అందులో 80 శాతం రాయితీ ఉంటుంది. క్యాటగిరీ-2 కింద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మంజూరు చేస్తుంది. అందులో 70 శాతం రాయితీ కల్పిస్తుంది. క్యాటగిరీ-3 కింద రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల లోపు రుణాలను అందజేయనుండగా.. అందులో 60 శాతం రాయితీ లభిస్తుంది.



## గ్రూప్-1 అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలి : ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్:** గ్రూప్-1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పేపర్ల మూల్యాకనంలో తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగిందని అభ్యర్థులు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు వచ్చాయని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని ఆమె వివరించారు. గ్రూప్-1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కి ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్‌కి మరొక హాల్‌టికెట్ నంబర్ కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో దాదాపు 13వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత 13వేల మందిని ఇన్వాలీడ్‌గా ప్రకటించిందో చెప్పాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితను కలిసి చర్చించారు. తాము వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.




## ఆర్యవైశ్యులు రాజకీయాల్లో మరింత రాణించాలి : ఎంపీ రఘునందన్‌రావు

**హైదరాబాద్:** భాజపా పుట్టిందే దేశ రాజకీయాల్లో మార్పు కోసమని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ మంత్రి టీజీ వెంకటేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ.. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మరోమారు దేశానికి అపార చాణుక్యుడిగా అమిత్ షా ఉన్నారని తెలిపారు. నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధాని కావడానికి అన్నితానై వ్యవహరించారన్నారు. దక్షిణ భారతదేశం నుంచి మొదలుకొని ఉత్తర్‌ప్రదేశ్ వరకు రకరకాల పేర్లతో పిలవబడే ఆర్యవైశ్యులు.. సామాజిక సేవలో ముందుంటారని పేర్కొన్నారు. ఆర్థికంగా బలంగా ఉండే ఆర్యవైశ్యులు రాజకీయాల్లో మరింత రాణించాలని, దేశాన్ని కాదు ప్రపంచాన్ని నడిపించేది రాజకీయనాయకులేననే విషయాన్ని గ్రహించాలని కోరారు.

## ఎంపీ డీకే అరుణ నివాసంలోకి చొరబడిన దుండగుడు



**హైదరాబాద్:** భాజపా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ నివాసంలోకి ఆగంతకుడు చొరబడిన ఘటన కలకలం రేపింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రోడ్ నంబర్ 56లో డీకే అరుణ నివాసం ఉంటున్నారు. ఈ రోజు తెల్లవారుజామున 3 గంటల సమయంలో దుండగుడు చేతులకు గ్లౌజులు వేసుకొని, ముఖానికి మాస్క్ ధరించి ఇంట్లోకి చొరబడ్డాడు. దాదాపు గంటన్నర పాటు ఇంట్లో తిరిగినట్టు సీసీ కెమెరాల్లో రికార్డయింది. ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. "తెల్లవారు జామున 3గంటలకు ఇంట్లో శబ్దం వచ్చింది. కానీ, ఎవరూ కనిపించలేదు. కిచెన్‌లో పాదముద్రలు ఉన్నాయి. సీసీ టీవీ ఫుటేజ్ చూడగా.. ఓ వ్యక్తి వంటగది వైపు కిటికీలో నుంచి వచ్చినట్టు కనిపించింది. మాస్క్, గ్లౌజులు వేసుకొని ఉన్నాడు. ఆ సమయంలో డీకే అరుణ ఇంట్లో లేరు. మీటింగ్ కోసం నిన్న మహబూబ్‌నగర్ వెళ్లారు. ఆగంతకుడు గంటన్నర పాటు కిచెన్‌లో ఉన్నాడు. ఎంపీ గది వరకు వెళ్లాడు. ఇంట్లో ఎలాంటి వస్తువులు పోలేదు. ఒక్కడే వచ్చినట్టు సీసీ టీవీలో కనిపించింది. జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాం" అని డీకే అరుణ డ్రైవర్ లక్ష్మణ్ తెలిపారు.

## నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం.. 50 మందికి పైగా మృతి



**నార్త్ మెసిడోనియా :** యూరప్‌లోని నార్త్ మెసిడోనియాలో నైట్ క్లబ్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో 100మందికిపైగా గాయపడినట్లు అంతర్గత మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గంటలు గడిచినా మంటలు అదుపులోకి రాలేదని సమాచారం. నార్త్ మెసిడోనియా రాజధాని స్కోప్జేకు సుమారు 100కి.మీ దూరంలో కొకాని అనే పట్టణంలోని పల్స్ క్లబ్‌లో శనివారం రాత్రి జరిగిన కాన్సర్ట్‌లో దాదాపు 1500 మంది పాల్గొన్నారు. అయితే, ఆదివారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఈవెంట్‌లో మండే స్వభావం కలిగిన వస్తువుల వాడటంతోనే సీలింగ్‌కు నిప్పు అంటుకొందని ప్రాథమికంగా నిర్ధరించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

## ఇన్‌స్టాగ్రామ్ ప్రేమ.. పెళ్లయిన ఆరునెలలకే దారుణం

**గుంటూరు:** ప్రేమ పెళ్లి చేసుకొని ఆరు నెలలు తిరగక ముందే తన కుమార్తెను భర్త వేధించి చంపేశాడని వరంగల్‌కు చెందిన జగదీశ్వరాచారి ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమార్తె ప్రాణాలు బలితీసుకున్న సాయి కుమార్‌ను కఠినంగా శిక్షించాలని గుంటూరులోని నిందితుడి ఇంటి వద్ద మృతురాలి బంధువులు ఆందోళనకు దిగారు. గుంటూరుకు చెందిన సాయికుమార్‌కు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తమ కుమార్తె గీతిక పరిచయమైందని, గతేడాది సెప్టెంబరు 24న తమకు తెలియకుండా గుంటూరు తీసుకొచ్చి రహస్యంగా పెళ్లి చేసుకున్నాడని జగదీశ్వరాచారి తెలిపారు. కుమార్తె కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఆ తర్వాత సాయికుమార్, గీతిక గుంటూరులో ఉంటున్నారని తెలిసిందని, ఎక్కడున్నా సంతోషంగా ఉంటే చాలని రాజీపడ్డామన్నారు. గంజాయి, మద్యానికి బానిసైన సాయికుమార్ గత నెల రోజులుగా వేధిస్తున్నాడని గీతిక తమ వద్ద వాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ వచ్చేస్తానని ఫోన్‌లో చెప్పిందని, ఆ తర్వాత గంటకే మీ అమ్మాయి ఉరేసుకుని చనిపోయిందని సాయికుమార్ తండ్రి ఫోన్ చేసి చెప్పాడని కుటుంబ సభ్యులు కంట తడిపెట్టారు. తమ కుమార్తె శరీరంపై గాయాలు కూడా ఉన్నాయని, మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని గీతిక కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. సాయికుమార్ నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు.



## పాక్‌లో మిలిటరీ కాన్వాయ్‌పై బలోచ్ మిలిటెంట్ల దాడి.. ఐదుగురు మృతి

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్‌లో సైనికులు ప్రయాణిస్తున్న మిలిటరీ కాన్వాయ్‌పై బాంబు దాడి జరిగింది. ఆదివారం బలూచిస్థాన్‌లోని నోష్కిలో ఈ పేలుడు చోటు చేసుకొంది. ఈ దాడిలో ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోగా.. మరో 12 మందికి తీవ్ర గాయాలైనట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అధికారులు జరిపిన ప్రాథమిక దర్యాప్తులో దీనిని ఆత్మాహుతి దాడిగా గుర్తించారు. ఈ విషయాన్ని నోష్కి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెల్లడించారు. మరోవైపు, ఈ పేలుడులో 90 మంది సైనికులను చంపినట్లు బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఓ ప్రముఖ మీడియాకు మెయిల్ పంపింది. "బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ)కు చెందిన ఫిదాయీ యూనిట్ 'మజీద్ బ్రిగేడ్' కొన్ని గంటల క్రితం నోష్కి సమీపంలోని పాక్ మిలిటరీ కాన్వాయ్‌ని లక్ష్యంగా చేసుకుంది. దానిలో ఎనిమిది బస్సులు ఉన్నాయి. పేలుడు వల్ల ఒక వాహనం పూర్తిగా ధ్వంసమైంది. పేలుడు సంభవించిన తర్వాత బీఎల్‌ఏకు చెందిన ఫతే స్క్వాడ్ వెంటనే మరో బస్సును చుట్టుముట్టింది. దానిలో ఉన్న సైనికులను హతమార్చింది. మా విరోధుల మరణాల సంఖ్య 90కి చేరింది" అని పేర్కొంది. కాగా.. ఇటీవల పాక్‌లోని బలోచిస్థాన్‌లో ప్రయాణికుల రైలును వేర్పాటువాద ఈ మిలిటెంట్లు హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 400 మంది ప్రయాణిస్తున్న ఈ రైలుపై దాడికి తెగబడ్డారు. ప్రయాణికులను బందీలుగా మార్చి పలువురి ప్రాణాలు తీశారు. ఈ ఘటన జరిగిన అతి కొద్ది కాలంలో మరో దాడికి పాల్పడ్డారు. ఈ పేలుడులో ఐదుగురు సైనికులు మృతి చెందినట్లు లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి తెలిపారు.

## హూతీలపై అమెరికా భీకర దాడులు

### 31 మంది మృతి

**యెమెన్:** యెమెన్‌లోని హూతీలపై అమెరికాలోని ట్రంప్ సర్కారు సైనిక చర్యను మొదలుపెట్టింది. యెమెన్ రాజధాని సనా, సదా, అల్ బైదా, రాడాలే లక్ష్యంగా దాడులు జరిగాయి. ఇప్పటి వరకు 31 మంది మృతి చెందగా.. 101 మంది గాయపడినట్లు హూతీ ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. మృతుల్లో మహిళలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అమెరికా నౌకలు, విమానాలపై హూతీలు దాడులు చేయడాన్ని సహించేది లేదని యూఎస్ 'సెంట్రల్ కమాండ్' పేర్కొంది. ఇక అగ్రరాజ్య దాడులను హూతీ పొలిటికల్ బ్యూరో యుద్ధ నేరంగా అభివర్ణించింది. యెమెన్ దళాలు ప్రతిస్పందించేందుకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది. తిరుగుబాటుదారులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భగ్గుమన్నారు. 'హూతీలు మీ సమయం ఆసన్నమైంది. మీ దాడులు వెంటనే ఆపేయాలి. ఊహించని పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని ఆయన ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. ప్రపంచ జలమార్గాల్లో అమెరికా వాణిజ్య, యుద్ధ నౌకలు స్వేచ్ఛగా వెళ్లకుండా ఏ ఉగ్రశక్తీ ఆపలేదన్నారు. హూతీలకు మద్దతు ఇవ్వడాన్ని నిలిపివేయాలని ఇరాన్‌ను హెచ్చరించారు. వారి చర్యలకు ఇరానే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

## నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

### రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం రోమింగ్ న్యూస్:** రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇంరమ్మ ఇళ్లను నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్లతో పాటు ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలకు అదనంగా గృహాలను కేటాయిస్తూ మొదటి విడతగా 4.50 లక్షల ఇళ్లను యుద్ధప్రాతిపకన నిర్మిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 587 మండలాల్లో.. ఒక్కో గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్‌తో కసి ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇల్లెందు మండలం పూబ్లె గ్రామంలో 83 మంది ఇంరమ్మ ఇళ్ల అర్హులను ఎంపిక చేయగా గ్రామంలోని వర్ష సుధ, వీరాస్వామి దంపతుల గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆ దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఇల్లెందులో రూ.37.5 కోట్లతో



నిర్మించే 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో పొంగులేటి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఇందిరమ్మ ఇళ్లు అని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో పేదల చిరకాల కోరికను విస్మరించిందని విమర్శించారు. తమ ప్రభుత్వం 15 నెలల పాలనలో విద్య, వైద్యానికి పెద్దపీట వేసి పేదలకు ఇబ్బందులు లేకుండా చేస్తోందన్నారు. కార్యక్రమంలో భద్రా॥ కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు విక్రయిస్తే ఉద్యమిస్తాం

### వాటిలో బీసీ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రభుత్వ భూములను విక్రయిస్తే పెద్దఎత్తున ఉద్యమిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఆయా స్థలాల్లో బీసీ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. సంబంథిత హాస్టళ్లు దశాబ్దాలుగా అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయన్నారు. వాటి అద్దె బకాయిలను సత్వరం చెల్లించకుంటే ప్రజాభవన్‌ను బీసీ హాస్టల్‌గా మారుస్తామని.. ఇందుకోసం వేల మం విద్యార్థులతో కసి తొలుత దాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బీసీ సంఘం నాయకులు వేముల రామకృష్ణ, నీల వెంకటేశ్‌ల ఆధ్వర్యంలో.. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాల నిర్మాణంతోపాటు అద్దె బకాయిలు చ్లెంచాలని కోరుతూ ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించారు. వారికి మద్దతు తెలిపాక ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో



295 హాస్టళ్లు కొనసాగుతున్నా.. ఒక్క వసతిగృహానికీ సొంత భవనం లేదన్నారు. 320 బీసీ గురుకులాలు కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అద్దె బకాయిలతోపాటు ఫీజు బకాయిలు, స్కాలర్‌షిప్‌లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంజి, నందగోపాల్, నిఖిల్, మణికంఠ, అనంతయ్య, మల్లేశ్, రాజేందర్, రాందేవ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో పెను తుపాను

### 33 మంది మృతి

**కాన్సాస్:** అమెరికాను పెను తుపాను, టోర్నడోలు వణికిస్తున్నాయి. బలమైన ఈదురు గాలులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఇప్పటి వరకు 33 మంది ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు. బలమైన గాలుల కారణంగా ఇళ్ల పైకప్పులు కూలిపోవడంతో పాటు పెద్ద ట్రక్కులు సైతం బోల్తా పడ్డాయి. దుమ్ము ధూళితో కూడిన గాలుల కారణంగా 50కి పైగా వాహనాలు ఢీకొన్నాయి. కాన్సాస్‌లో జరిగిన ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృత్యువాతపడినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. మిస్సోరీలోని బేకరర్స్ ఫీల్డ్ ప్రాంతంలో 12 మంది, మిసిసిపీలో ఆరుగురు మృతి చెందగా.. ముగ్గురి ఆచూకీ గల్లంతైంది. టెక్సాస్‌లో వాహన ప్రమాదాల్లో నలుగురు మరణించారు. అదేవిధంగా.. ఆర్కాన్సాస్ రాష్ట్రంలో మరో ముగ్గురు చనిపోగా.. 29మంది గాయపడ్డారు. గవర్నర్ సారా హుకాబీ శాండర్స్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అధ్యక్షుడు ట్రంప్‌తో తాను మాట్లాడానని, ప్రజల రక్షణకు చర్యలు తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున గాలులు వీయడంతో చెట్లు కూలి విద్యుత్ లైన్లు, భవ



నాలు దెబ్బతిన్నాయి. సెంట్రల్ యూఎస్‌లో దాదాపు 2 లక్షల ఇళ్లతో సహా వాణిజ్య సముదాయాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోయినట్లు తెలుస్తోంది. ఈ టోర్నడోలు మరిన్ని వచ్చే అవకాశం ఉందని, అందులో కొన్ని ప్రమాదకర స్థాయిలో ఉండవచ్చని జాతీయ వాతావరణ సేవల విభాగం హెచ్చరికలు జారీ చేసింది. టెక్సాస్, కాన్సాస్, దక్షిణ అమెరికా రాష్ట్రాల్లో దీని ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మార్చిలో ఇలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు అసాధారణమేమీ కాదని, అయితే.. ఈసారి విస్తృతి, తీవ్రత అధికంగా ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం నిపుణుడు బిల్ బంటింగ్ చెప్పారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
17 మార్చి
2025





# ఆర్సీబీ తలరాత మారేనా?

**మరి కొన్ని రోజుల్లో ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభం కానుంది. గత 17 ఏళ్లుగా ఐపీఎల్ టైటిల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును అందని ద్రాక్షలా ఊరిస్తూనే ఉంది. కనీసం ఈ సారైనా విజేతగా నిలవాలని అభిమానులు కోరుకుంటున్నారు. 2008లో మొదటి సీజన్ ప్రారంభమైన నాటి నుంచి 2024 వరకు ఆర్సీబీ మూడుసార్లు ఫైనల్‌కు చేరుకుంది. 2009, 2011, 2016 సీజన్లలో విజయం ముంగిట బోల్తా పడి, రన్నరప్‌తో సరిపెట్టుకుంది.**




స్టార్ ఆటగాళ్ల తో కళకళలాడే ఆర్సీబీ జట్టుకు భారీ సంఖ్యలో అభిమానులున్నారు. తనదైన రోజు ఎంతటి బలమైన టీమ్‌నైనా తేలికగా ఓడించగలదు. కానీ చాలా సీజన్లుగా లీగ్‌దశలో బాగా ఆడి కీలకమైన ప్లేఆఫ్స్‌లో చేతులెత్తేస్తూ వస్తోంది. గత 2024 సీజన్‌లో అయితే ప్రథమార్థంలో ఆర్సీబీ ఘోరంగా విఫలమైంది. మొదటి 8 మ్యాచుల్లో ఏకంగా 7 మ్యాచుల్లో ఓడిపోయింది. కానీ తర్వాత అనూహ్యంగా పుంజుకొని వరుసగా ఆరు మ్యాచులు గెలిచి ప్లేఆఫ్స్‌నకు చేరుకుంది. అభిమానుల్లో మరోసారి ఆశను, ఆసక్తిని రేకెత్తించింది. కానీ ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి తిరిగి ఎప్పటిలానే ఇంటిముఖం పట్టింది. ఇలా ప్రతిసారీ 'ఈ సాలా కప్ నమదే' నినాదంతో ఐపీఎల్ టోర్నీ ప్రారంభిస్తున్న ఆర్సీబీ చివరికి 'ఏ సాల్ బీ కప్ నహీ'అంటూ నిష్క్రమిస్తోంది! ఈ సారి మాత్రం పరాజయాలు పునరావృతం కావొద్దని ఆటగాళ్లతో పాటు, అభిమానులూ బలంగా కోరుకుంటున్నారు. ఆర్సీబీ యాజమాన్యం కూడా దాదాపు టీం మొత్తాన్నీ ప్రక్షాళన చేసింది.

### పడిలేచిన కెరటమే కెప్టెన్‌గా...

ఈ సారి జరిగిన ఐపీఎల్ మెగా వేలానికి ముందు ఆర్సీబీ విరాట్ కోహ్లీ, రజత్ పటిదార్, యశ్ దయాళ్‌ను రిటైన్ చేసు కుంది. గతం లో రాయల్ ఛాలెంజర్స్ బెంగ ళూరుకు కెప్టెన్ గా వ్యవహరిం చిన కింగ్ కోహ్లీనే మరో సారి జట్టు పగ్గా లు చేపడతారని అభిమా నులు ఆశపడ్డారు. కానీ ఆర్సీబీ యాజమాన్యం సారథ్య బాధ్యతలను రజత్ పటిదార్‌కు అప్పగించింది. ఈ నిర్ణయానికి కోహ్లీ కూడా మద్దతు తెలిపాడు. మూడేళ్ల ముందు రూ.20 లక్షల కనీస ధరకూ అన్ సోల్డ్‌గా మిగిలి పోయిన రజత్‌ను నేడు ఆర్సీబీ ఏకంగా రూ.11 కోట్లు వెచ్చించి రిటైన్ చేసుకుంది. అతడి ఆటతీరులో వచ్చిన మార్పే దానికి కారణం. ఇప్పటి వరకు తాను ఆడింది కేవలం 27 ఐపీఎల్ మ్యాచులే... కానీ అందులో ఒక సెంచరీ, 7 హాఫ్ సెంచరీలున్నాయి. 2021 తన మొదటి సీజన్‌లో 4 మ్యాచుల్లో కేవలం 71 పరుగులు చేశాడు. దీంతో అతణ్ని ఆర్సీబీ తరువాతి సీజన్‌కు విడిచిపెట్టింది. ఏ జట్టూ కొనుక్కోవడానికి ఆసక్తి చూపలేదు. 2022 సీజన్‌కు ముందు ఓ యువ ఆటగాడు గాయపడితే అతడి స్థానంలో తిరిగి రజత్ పటీదార్‌ను ఆర్సీబీ తీసుకుంది. అదే సీజన్‌లో ఎలిమినేటర్ మ్యాచ్‌లో లఖ్‌నవూపై 54 బంతుల్లోనే 112 పరుగులతో అజేయంగా నిలిచి ఆర్సీబీకి అద్భుత విజయాన్ని అందించాడు. అప్పటి నుంచి జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ప్రస్తుతం ఏకంగా కెప్టెన్‌గా మారాడు. పడి లేచిన కెరటంలా... రజత్ పటీదార్ తన కెరీర్‌లో నిలదొక్కుకున్నాడు. అలాగే ఆర్సీబీని ఐపీఎల్‌లో విజేతగా నిలిపి ఎడతెగని నిరీక్షణకు తెరదించాల్సిన బాధ్యత అతడి భుజస్కంధాలపై ఉంది.

### దండయాత్ర చేసే దళం!

ఎప్పటిలానే ఈ సారి కూడా ఆర్సీబీ జట్టు చక్కటి సమతూకంతో ఉంది. ప్రత్యర్థి జట్లపై నిర్దయగా దండయాత్ర చేసే దళంగానే కనిపిస్తోంది! కింగ్ కోహ్లీ టాలెంట్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఐపీఎల్‌లో పరుగుల వరద పారిస్తాడు. ఫీల్డింగ్‌లోనూ చిరుతను తలపిస్తాడు. రజత్ పటీదార్ బ్యాటింగ్‌లో సునామీనే సృష్టించగలడు. దేవ్‌దత్ పడికల్ వీరబాదుడికి, ఫిల్ సాల్ట్ నిలకడకు పెట్టింది పేరు. మిడిల్ ఆర్డర్ కూడా బలంగానే కనిపిస్తోంది. లివింగ్ స్టోన్, కృనాల్ పాండ్య, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్‌ల్లాంటి మెరికలైన ఆల్‌రౌండర్లున్నారు. యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, లుంగి ఎంగిడి, నువాన్ తుషారలాంటి సీమ్ బౌలర్లకు కొదవ లేదు. సూయాష్ శర్మ, మోహిత్ రాథీలాంటి మిస్టరీ స్పిన్నర్లున్నారు. ఇలా మొత్తంగా ఈసారి కూడా ఆర్సీబీ జట్టు నైపుణ్యం గల ఆటగాళ్లతో నిండి ఉంది.

## దాని గురించి చర్చించాల్సిన అవసరం లేదు

### బ్రాడ్‌కాస్టర్స్‌కు కోహ్లీ చురక

టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ మంచి ఆహార ప్రియుడనే విషయం తెలిసిందే. తన ఆహారపు అలవాట్లతోనే ఫిట్‌గా ఉన్నానని అతను గతంలో చెప్పాడు. కోహ్లీకి దిల్లీ వంటకాలంటే ఎంతో ఇష్టం. ఇక 'చోలే బటూరే' అంటే మనసు పారేసుకుంటాడు. కొన్ని సందర్భాల్లో మ్యాచ్‌లు జరుగుతున్నప్పుడు కూడా కోహ్లీ తనకిష్టమైన 'చోలే బటూరే'ని తింటుంటాడు. దీన్ని బ్రాడ్‌కాస్టర్స్ టీవీల్లో చూపిస్తూ హైలైట్ చేసిన సందర్భాలున్నాయి. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న విరాట్ ప్రసారకర్తల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. కోహ్లీ ఏం తింటున్నాడు? అతని ఫేవరెట్ వంటకం దిల్లీలో ఎక్కడ దొరుకుతుంది? అనే విషయాలపై చర్చ అవసరం లేదన్నాడు. 'భారత్ క్రీడా దేశంగా ఎదిగేందుకు మేం కృషి చేస్తున్నాం. మనకు విజన్ ఉంది. అందుకోసం ప్రస్తుతం గ్రౌండ్‌వర్క్ జరుగుతోంది. ఇందులో పాల్గొనే ప్రతి ఒక్కరికి బాధ్యత ఉండాలి. ఇది కేవలం మౌలిక సదుపాయాలు లేదా పెట్టుబడి పెట్టే వ్యక్తుల గురించి కాదు. ఆటను చూసే ప్రేక్షకులపై కూడా బాధ్యత ఉంటుంది. దీనిపై మనందరికి అవగాహన రావాల్సిన అవసరముంది. బ్రాడ్‌కాస్ట్ షోలో ఆట గురించి మాట్లాడాలి. అంతే తప్ప నేను నిన్న మధ్యాహ్నం లంచ్‌లో ఏం తీసుకొన్నా? లేదా దిల్లీలో నాకు ఇష్టమైన 'చోలే బటూరే' ఎక్కడ లభిస్తుంది అనే విషయాలపై చర్చించాల్సిన అవసరం లేదు. దానికి బదులుగా ఒక అథ్లెట్‌గా ఏం చేస్తున్నా అనే దానిపై చర్చించవచ్చు' అని కోహ్లీ వివరించాడు.

### ఏ ఆటగాడు ఒంటరిగా కూర్చొని బాధపడటానికి ఇష్టపడడు

ఆస్ట్రేలియా పర్యటనలో టీమ్ఇండియా వైఫల్యం నేపథ్యంలో భారత క్రికెట్లో ప్రక్షాళన కోసం 10 పాయింట్లతో కూడిన నియమావళిని సెంట్రల్ కాంట్రాక్టు ఆటగాళ్లకు బీసీసీఐ పంపించింది. విదేశీ పర్యటనల సమయంలో క్రికెటర్ల వెంట కుటుంబ సభ్యుల బసపైనా పరిమితులు విధించింది. సుదీర్ఘ పర్యటనలో భాగస్వామి, పిల్లలు రెండు వారాలు మాత్రమే ఉండొచ్చు. తక్కువ వ్యవధి సిరీస్‌లో కేవలం వారం రోజులు మాత్రమే అనుమతి ఉంటుంది. ఈ అంశంపై కోహ్లీ తాజాగా స్పందించాడు. 'మనం ఏదైనా తీవ్ర సమస్యతో ఇబ్బంది పడుతున్నప్పుడు కుటుంబసభ్యుల మద్దతు తప్పనిసరి. టూర్‌లో పేలవ ప్రదర్శన తర్వాత ఏ ఆటగాడు ఒంటరిగా కూర్చోవడానికి ఇష్టపడడు. ఆట అనేది బాధ్యత. దాన్ని పూర్తి చేసిన తర్వాత తిరిగి వ్యక్తిగత జీవితం గురించి ఆలోచిస్తాం. నాకు వీలైనప్పుడల్లా బయటకు వెళ్లి నా కుటుంబంతో గడిపే అవకాశాలను వదులుకోను' అని విరాట్ పేర్కొన్నాడు. టీమ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో కీలకపాత్ర పోషించిన కోహ్లీ చిన్న విరామం తీసుకుని ఐపీఎల్-2025 సీజన్ కోసం సన్నద్ధమవుతున్నాడు. ఆదివారం కోహ్లీ ఆర్సీబీ క్యాంప్‌లో చేరాడు. మార్చి 22న జరిగే టోర్నీఆరంభ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా, ఆర్సీబీ తలపడనున్నాయి.

## కుల్‌దీప్ వరల్డ్ నంబర్ స్పిన్నర్ : చాహల్

కుల్‌దీప్ యాదవ్ భారత జట్టు తరఫున రాణిస్తుండుకు సంతోషంగా ఉన్నానని టీమ్ఇండియా మణికట్టు మాంత్రికుడు యుజ్వేంద్ర చాహల్ అన్నాడు. ప్రస్తుతానికి భారత జట్టులోకి పునరాగమనం చేయడం తన చేతుల్లో లేదని.. కాబట్టి దాని గురించి ఆలోచించడం లేదని చెప్పాడు. టీమ్ఇండియాలో ఒకప్పుడు 'కుల్చా' జోడీ హవా కొనసాగింది. ఈ మణికట్టు మాంత్రికులు తమ స్పిన్ మయాజాలంతో ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లను ముప్పుతిప్పలు పెట్టి మ్యాచ్ విన్నర్లుగా నిలిచారు. కానీ, కొన్ని నెలల క్రితం నుంచి చాహల్ భారత వన్డే జట్టుకు దూరమయ్యాడు. అతను చివరి వన్డే ఆగస్టు, 2023లో ఆడాడు. మరోవైపు, కుల్‌దీప్ యాదవ్ టెస్టులు, వన్డేల్లో అదరగొడుతున్నాడు. ఇటీవల భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలోనూ కీలక పాత్ర పోషించాడు. 'భారత జట్టులోకి పునరాగమనం చేయడం అనేది నా చేతుల్లో లేదు. కాబట్టి దాని గురించి ఆలోచించను. ప్రస్తుతం కుల్‌దీప్ యాదవ్ ప్రపంచంలోనే నంబర్ వన్ మణికట్టు స్పిన్నర్. ఐపీఎల్‌లో, అంతర్జాతీయ క్రికెట్‌లో అతడు బౌలింగ్ చేస్తున్న తీరే ఇందుకు నిదర్శనం. కుల్‌దీప్‌తో కలిసి బౌలింగ్ చేయడం నాకు ఇష్టం. మా ఇద్దరి మధ్య మైదానంలో, వెలుపల మంచి అనుబంధం ఉంది. అతనితో బౌలింగ్ చేయడం సరదాగా ఉంటుంది. ఎందుకంటే మా బౌలింగ్ ఒకే రకంగా ఉంటుంది. ఇద్దరికీ అటాకింగ్ బౌలింగ్ చేయడం చాలా ఇష్టం. పరస్పరం సమన్వయం చేసుకునేవాళ్లం. మేము ఎల్లప్పుడూ ఒకరిపై ఒకరం విశ్వాసం ఉంచాం' అని చాహల్ పేర్కొన్నాడు. ప్రస్తుతం కుల్చా ద్వయం ఐపీఎల్ 2025 సీజన్ కోసం సిద్ధమవుతోంది. కుల్‌దీప్ దిల్లీ క్యాపిటల్స్‌కు ఆడుతున్నాడు. చాహల్ గత సీజన్ వరకు రాజస్థాన్ తరఫున ఆడి.. ఈ సీజన్ నుంచి పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెగా వేలంలో రూ.18 కోట్లు వెచ్చించి మరీ పంజాబ్ చాహల్‌ని దక్కించుకున్న విషయం తెలిసిందే.




## క్రికెట్ చరిత్రలోనే అరుదైన ఘట్టం..

### సచిన్ ప్రపంచ రికార్డుకు 13 ఏళ్లు

సచిన్ తెందూల్కర్ ఆట గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రీజులో కుదురుకున్నాడంటే ప్రత్యర్థి బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడటం అతడి నైజం. గ్రౌండ్ ఏదైనా, ఏ టీమ్ అయినా సచిన్ పరుగుల వరద పారించేవాడు. అందుకే అభిమానులు సచిన్‌ని 'గాడ్ ఆఫ్ క్రికెట్' అని పిలుస్తారు. తెందూల్కర్ తన సుదీర్ఘ కెరీర్‌లో అద్భుతమైన ఆటతీరుతో ఎన్నోరికార్డులు నెలకొల్పగా.. అందులో ఒక రికార్డు మాత్రం ప్రత్యేకమైనదని చెప్పొచ్చు. అదే 'శత' శతకాల రికార్డు. సచిన్ తెందూల్కర్ అంతర్జాతీయ క్రికెట్‌లో 100వ సెంచరీ చేసి నేటికి సరిగ్గా 13 ఏళ్లు. ఆసియా కప్‌లో భాగంగా మార్చి 16, 2012న బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో సచిన్ (114, 147 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ బాదాడు. దీంతో అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు బాది తొలి బ్యాటర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించాడు. సచిన్ 99 సెంచరీలు పూర్తి అయిన తర్వాత 100వ సెంచరీ అందుకోవడానికి చాలా రోజుల సమయం పట్టింది. 369 రోజుల (23 మ్యాచ్‌లు) నిరీక్షణ తర్వాత మరో సెంచరీ అందుకుని క్రికెట్ చరిత్రలో సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఇప్పటివరకూ తెందూల్కర్ 100 సెంచరీల రికార్డు చెక్కు చెదరలేదు. ఇక బంగ్లాతో మ్యాచ్ విషయానికొస్తే.. సచిన్ శతకం చేసినా భారత్‌కు ఓటమి తప్పలేదు. కోహ్లీ (66), సురేశ్ రైనా (51) కూడా మెరవడంతో భారత్ 289/5 స్కోరు చేసింది. ఈ టార్గెట్‌ని బంగ్లాదేశ్ 5 వికెట్లు కోల్పోయి నాలుగు బంతులు మిగిలుండగానే ఛేదించింది.




## ప్రాక్టీస్ మ్యాచులో సన్ రైజర్స్ బ్యాటర్ల ఊచకోత

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ముగియడంతో ప్రస్తుతం క్రికెట్ అభిమానులు చూపు మొత్తం 2025 ఐపీఎల్ మీదనే ఉంది. ఇప్పటికే అన్ని జట్లు ప్లేయర్లు తమ తమ హోమ్ గ్రౌండ్‌లలో ప్రాక్టీస్ మొదలు పెట్టారు. ఈ సీజన్‌లో సన్ రైజర్స్ జట్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. నిన్న ఉప్పల్ స్టేడియంలో జరిగిన ప్రాక్టీస్ మ్యాచులో బ్యాటర్లు ఉచకొత కోశారు. హెడ్, నితీష్, క్లాసిన్ వంటి ప్లేయర్లు లేనప్పటికి యువ బ్యాటర్లు అయిన అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, ఏ వర్మలు బౌలర్లపై విరుచుకుపడ్డారు. హైదరాబాద్ ప్లేయర్లు రెండు జట్లుగా విడిపోయి ఈ ప్రాక్టీస్ మ్యాచ్ ఆడగా.. మొదట బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ -ఎ జట్టు 19. 4 ఓవర్లలో ఏకంగా 260 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం 261 పరుగుల లక్ష్యంతో చేజింగ్ కు దిగిన సన్ రైజర్స్ -బి టీమ్ కూడా ఏమాత్రం తగ్గకుండా.. ఆకాశమే హద్దుగా రెచ్చిపోయారు. చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచులో సన్ రైజర్స్ -ఎ జట్టు విజయం సాధించింది. కాగా ఈ ప్రాక్టీస్ సెషన్ మ్యాచ్ కి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం



సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో.. సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు అభిమానులు ఉత్సాహంలో మునిగిపోతున్నారు. కీలక ప్లేయర్లు హెడ్, క్లాసిన్, నితీష్ లేకుండా ఇంత విధ్వంసం చేస్తున్నారంటే వారు కూడా జాయిన్ అయితే ఇతర జట్లు పరిస్థితి ఏంటని క్రికెట్ అభిమానులు చర్చించుకుంటున్నారు. మరీ ఈ నెల 22 నుంచి ప్రారంభం అయ్యే నిజమైన మ్యాచుల్లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఏ విధంగా రాణిస్తుందో తెలియాలంటే వేచి చూడాల్సిందే.



# బాలీవుడ్ సినిమాలే ముద్దు..

## నార్త్‌లో దూసుకుపోతున్ రాశీఖన్నా

'ఊహాలు గుసగుసలాడే' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది హీరోయిన్ రాశీఖన్నా. మొదటి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ.. అగ్ర హీరోల సరసన అవకాశం అందుకుని మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక రీసెంట్‌గా ఆరణ్మనై-4 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రాశీఖన్నా.. ఈ సినిమాకు గాను అవార్డు కూడా అందుకుంది. ఇదిలా ఉంటే.. 2022లో వచ్చిన 'పక్కా కమర్షియల్, థాంక్యూ' వంటి చిత్రాల తర్వాత తెలుగులో మరో మూవీ అనౌన్స్ చెయ్యలేదు ఈ అమ్మడు. కానీ, హిందీ అండ్ తమిళంలో మాత్రం వరుస ప్రాజెక్టులు చేస్తుంది. తిరు, సర్దార్, యోధ, ఆరణ్మనై-4, సబర్మతి రిపోర్ట్, అగత్యా వంటి చిత్రాలతో సందడి చేసింది. ప్రజెంట్ తెలుగులో సిద్దు జొన్నలగడ్డ 'తెలుసు కదా'లో నటిస్తుంది. తెలుగులో రెండేళ్ల తర్వాత చేస్తున్న ఏకైక ప్రాజెక్ట్ ఇది. అంతే కాదు మరో తెలుగు మూవీరి సైన్ చేసినట్లు టాక్ కూడా లేదు. హిందీలో మాత్రం 'టైమ్' అనే మూవీలో నటిస్తుంది. హీరో విక్రాంత్ మాస్సేతో, అలాగే రాజ్ అండ్ డీకే హిట్ సిరీస్ ఫర్జీ సీక్వెల్లో కూడా నటించబోతుందని టాక్. ఇలా హిందీలో వరుస ప్రాజెక్టులు చేస్తూ.. తెలుగులో సంవత్సరాల గ్యాప్‌తో మూవీస్ చెయ్యడంతో.. బాలీవుడ్ ముద్దు.. టాలీవుడ్ వద్దు అనుకుంటుందా రాశీ ఖన్నా అంటూ చర్చించుకుంటున్నారు నెటిజన్లు.



## హాట్ లుక్‌తో శ్రీలీల

'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన ఫస్ట్ మూవీతోనే ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది ఈ భామ. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది. ఇక ఈ అమ్మడు డ్యాన్స్‌కి అయితే ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. రాబిన్ హుడ్ సినిమా మార్చి 28న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇక ప్రమోషన్లలో భాగంగా రాజమహేంద్రవరంలోని పలు కాలేజీలకు వెళ్లారు ఈ మూవీ టీమ్. అయితే ఈ ప్రమోషన్స్‌కి శ్రీలీల.. బ్లాక్ జర్కిన్ టీషర్ట్ వేసుకుంది. అయితే దానిపై రాబిన్ హుడ్ అనే రాసి ఉండటం విశేషం. అయితే అక్కడ స్టూడెంట్స్‌తో ముచ్చటించిన ఈ బ్యూటీ ఫొటోస్‌ను మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే ఈ పిక్స్‌లో శ్రీలీల క్యూట్ స్మైల్‌తో కట్టిపడేస్తుంది. దీంతో ఈ ఫొటోలు కాస్తా నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు క్వీన్ అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# డిఫరెంట్ లుక్‌లో రుహానీ శర్మ

బ్యూటీ రుహాని శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ బ్యూటీ తమిళ చిత్రం బెంచ్ కార్తీ అనే సినిమా ద్వారా సినీ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత చి. లా. సౌ చిత్రంలో అవకాశం దక్కించుకుని.. అందులో ప్రధాన పాత్రలో నటించింది. విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకుందని చెప్పుకోవచ్చు. తర్వాత రుహాని శర్మ ది ఫస్ట్ కేస్, నూటొక్క జిల్లాల అందగాడు వంటి చిత్రాలలో నటించింది . 2019 లో ఆమె కమలతో మలయాళంలో అరంగేట్రం చేసి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. రుహాని పంజాబీ మ్యూజిక్ వీడియోలలో కూడా కనిపించి జనాల్ని అలరించింది. తెలుగు సంకలన చిత్రం మీట్ క్యూట్‌లో అవకాశం కొట్టేసింది. తర్వాత ఆగ్రా అనే మూవీతో హిందీలోకి అడుగుపెట్టింది. వీటితో పాటు ఈమె డర్టీ హరి, మె - అధ్యాయం 1, సైంధవ్, ఆపరేషన్ వాలెంటైన్, శ్రీరంగ నీతులు, నన్ను ప్రేమించు, బ్లాక్‌అవుట్ వంటి చిత్రాల్లో నటించి తనదైన సత్తా చాటింది. టాలీవుడ్‌లో ఆడదాపాడదా సినిమాల్లో నటిస్తూన్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలో తరచూ స్టన్నింగ్ ఫొటో షూట్లు చేస్తూ అభిమానుల్ని ఫిదా చేస్తుంటుంది. సినిమాలు హిట్ అయినా కాకపోయినా నెట్టింట అందాల వర్షం కురిపిస్తుంటుంది ఈ వయ్యారి భామ. రెగ్యులర్‌గా క్రేజీ ఫొటోలకు ఫోజులిస్తుంటుంది. తన అందచందాలతో కుర్రాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తుందనడంలో అతిశయోక్తిలేదు. ఒక్కోసారి సంప్రదాయ దుస్తుల్లో దర్శనమివ్వగా.. ఒక్కోసారి హీట్ పుట్టించే దుస్తుల్లో కనిపిస్తుంటుంది. అయితే తాజా రుహాని శర్మ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో తను డిఫరెంట్ లుక్‌లో దర్శనమిచ్చింది. ఈ పిక్స్ కు 'మోనోక్రోమ్ మ్యాజిక్' అంటూ ఓ క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986